క్లుప్తంగా

సీఎంకు జ్ఞాపిక అందజేత



సీఎంకు జ్ఞాపిక అందిస్తున్న శ్రీనివాస్

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్ పట్టణానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి ఎంబ్రాయిడరీ వర్క్‌తో తయారు చేసిన ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం, సీఎం దంపతుల చిత్రాలను బుధవా రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హైదరాబాద్‌లో అందజేశారు. మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ని ర్మల్‌కు చెందిన అర్జుమత్ అలీ, కార్తీక్ పాల్గొన్నారు.

బీమా చేయించుకోవాలి

మామడ: 18 ఏళ్ల పైబడిన వారంతా తపాలా శాఖలో బీమా చేయించుకోవాలని ఆ శాఖ సిబ్బంది పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పొన్కల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో తపాలాశాఖ అందిస్తున్న బీమా పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కల్యాణ్, సజన్‌సింగ్, నాయకులు రాజారెడ్డి, సుధాకర్‌రెడ్డి, భూమేశ్వర్, ముత్యంరెడ్డి, ముత్యం, గ్రామస్తులు, వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాం ఆశయ సాధనకు కృషి



నివాళులర్పిస్తున్న డీఎస్పీ నాయకులు

సారంగపూర్: కాన్షీరాం ఆశయ సాధనకు ధర్మసమాజ్ పార్టీ(డీఎస్పీ) కృషి చేస్తోందని ఆ పార్టీ మండల కన్వీనర్ కల్లూరు సుధాకర్ అన్నారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం కాన్షీరాం 18వ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆ యన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వినోద్, జంగం సాయన్న, శేఖర్, సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

మిత్రుడి కుటుంబానికి అండ



సాయం అందిస్తున్న మిత్రులు

కుంటాల: మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ గైని రాందాస్ ఇటీవల మృతి చెందాడు. కాగా బుధవారం గ్రామానికే చెందిన కేసీసీ(కల్లూరు క్రికెట్ క్లబ్) మిత్రులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.57వేలను ఆర్థికసాయంగా అందించారు. కార్యక్రమంలో గట్టుపల్లి శ్రీనివాస్, భోజారాం పటేల్, గట్టుపల్లి నవీన్, శ్రీనివాస్, గోపి, వంశీకృష్ణ, సాయిరెడ్డి, ప్రతాప్, సునీల్‌గౌడ్, రమాకాంత్ రావు, వరుణ్, రమేశ్‌రెడ్డి, రఘు పాల్గొన్నారు.

భజన సామగ్రి అందజేత

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని బోయవాడ భజన మండలి సభ్యులకు సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్ భజన సామగ్రిని బుధవారం అందజేశారు. ఫౌండేషన్ నిర్వాహకులు సాహెబ్‌రావు, సీఈఓ అనిల్, ఉమామహేశ్వర్ , భోజన్న, దేవేందర్ పటేల్, దర్శనం రాజు తదితరులున్నారు.

అపూర్వ సమ్మేళనం



సమావేశమైన విద్యార్థులు

లోకేశ్వరం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2010-11లో పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థులు అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. బుధవారం తాము చదివిన పాఠశాలలో సమావేశమై ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సందడిగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన లింగాగౌడ్, రవిబాబు, శ్రీనివాస్, అన్నపూర్ణ, ముత్తన్న, భూమన్న, దిగంబర్‌ను సన్మానించారు.

నీటి సహాయకులకు శిక్షణ



చేతిపంపు బిగించే విధానం చూపుతున్న శిక్షకుడు

లోకేశ్వరం: గ్రామాల్లో తాగునీటిని వృథా చేయకుండా సక్రమంగా సరఫరా చేయాలని మిషన్ భగీరథ భైంసా డీఈ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మంచినీటి సహాయకులకు చేతి పంపుపై శిక్షణ ఇచ్చారు. లీకేజీలకు మరమ్మతులు చేయించి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో వాటర్ గ్రిడ్ ఏఈ సుమన్, ఎంపీడీవో వెంకటరమేశ్, సోలమాన్‌రాజ్ ఉన్నారు.

గోదాంలకు వెళ్లే దారేది?

- పిచ్చిమొక్కలతో అధ్వానంగా పరిసరాలు
- మాటేగాంలో కనీస సౌకర్యాలు కరువు
- ఇబ్బందులు పడుతున్న రైతులు



పిచ్చిమొక్కల మధ్య నిలిచిన నీరు



గోదాం చుట్టుపక్కల పెరిగిన పిచ్చిమొక్కలు

భైంసారూరల్: భైంసా నుంచి నిర్మల్ వెళ్లే మార్గంలో జాతీయ రహదారిని ఆనుకుని మాటేగాం గ్రామ సమీపంలో నిర్మించిన రెండు గోదాంలకు వెళ్లే దారి అధ్వానంగా మారింది. ఐదేళ్ల కిందట భైంసా ఏఎంసీ(వ్యవసాయ మార్కెట్ కమిటీ) ఆధ్వర్యంలో నిర్మించిన ఈ గోదాంల నిర్వహణను సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ఒక్కడికక్కడ చెత్తాచెదారం పేరుకుపోయింది. ఈ గోదాంల వద్దకు వెళ్లే దారి సరిగా లేకపోవడంతో రాకపోకలు సాగించేందుకు రైతులు ఇబ్బంది పడుతున్నారు.

అద్దె ప్రాతిపదికన కేటాయింపు

అద్దె ప్రాతిపదికన ఈ గోదాంలను కేటాయిస్తారు. పీడీఎస్ బియ్యంతోపాటు ఏటా భైంసా పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన సోయా, మొక్కజొన్న, శనగ, జొన్న పంటలను ఈ గోదాంలలోనే నిల్వ చేస్తారు. ఈసారీ గోదాంల వద్ద మార్క్‌ఫెడ్ ఆదేశాల మేరకు భైంసా పీఏసీఎస్ ఆధ్వర్యంలో సోయా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు.

గోదాంల చుట్టూ పిచ్చిమొక్కలే..

మాటేగాంలో నిర్మించిన గోదాంల చుట్టూ పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. తాత్కాలికంగా తడకలు, పాలిథిన్ కవర్లు వేసి బురదమార్గం నుంచి రైతులు రాకపోకలు సాగిస్తున్నారు. వర్షపునీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. నిర్వహణ సరిగా లేకపోవడంతో గోదాంలో నిల్వ చేస్తున్న బియ్యం, శనగలు, మొక్కజొన్న, ఇతర పంటల సంచులను ఎలుకలు ధ్వంసం చేస్తున్నాయి. ఈ పిచ్చిమొక్కలు తొలగిస్తే గోదాంల ప్రాంతంలో దుర్వాసన వెదజల్లదు.. ఎలుకలు, దోమల బెడద ఉండదు.

కొనుగోలు కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలి..

ఏటా నవంబర్ మాసంలో ఈ గోదాంల వద్ద సోయా, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నా.. రైతులకు మాత్రం సౌకర్యాలు కల్పించడం లేదు. కనీసం తాగునీటిని కూడా ఏ ర్పాటు చేయరని.. రోజంతా నిరీక్షించి టోకెన్ వచ్చిన తర్వాతే పంట కొంటారని రైతులు వాపోతున్నారు. ఇంటి నుంచి తెచ్చుకున్న భోజనం తినేందుకు కూడా వసతులుండవని.. అధికారులు స్పందించి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

సీసీ రోడ్డు నిర్మించాలి..



గోదాంకు వెళ్లే మార్గంలో రోడ్డు బురదగా ఉంటుంది. రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాం. గోదాం వద్ద ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రంలో కనీస సౌకర్యాలుండవు. గోదాంకు వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు నిర్మించాలి.

– హైమద్, రైతు, మాటేగాం

సౌకర్యాలు లేవు



మాటేగాం గోదాంల వద్ద ఏర్పాటు చేసే సోయా కొనుగోలు కేంద్రంలో కనీస సౌకర్యాల్లేవ్. పంట విక్రయించేందుకు వెళ్లినప్పుడు రైతులమంతా ఇబ్బంది పడుతున్నాం. అధికారులు పట్టించుకోవడం లేదు.

– గంగాధర్, రైతు, దేగాం

ఇబ్బందుల్లేకుండా చూస్తాం

మాటేగాంలో రెండు గోదాంల చుట్టూ పిచ్చిమొక్కలను తొలగిస్తాం. గతంలో గోదాంల వరకు సీసీ రోడ్డు నిర్మించాలని ఉన్నతాధికారులతో చర్చించి ప్రతిపాదనలు పంపించాం. ప్రస్తుతం గోదాంల వద్ద నిర్వహించే సోయా కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పిస్తాం.

– శ్రీనివాస్, ఏఎంసీ కార్యదర్శి

రామ రామ రామ ఉయ్యాలో..



ఖానాపూర్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సీడీపీవో సరిత, అంగన్‌వాడీ టీచర్లు



నిర్మల్ ఆసుపత్రిలో బతుకమ్మ ఆడుతున్న సిబ్బంది



భైంసాలో వేడుకల్లో పాల్గొన్న డీఎం, కండక్టర్లు



కుంటాల : పెంచికల్‌పాడ్‌లో..

నిర్మల్‌చైన్‌గేట్: నిత్యం గర్భిణులు, బాలింతలతో దర్శనమిచ్చే జిల్లా కేంద్రంలోని ప్రసూతి ఆసుపత్రి బుధవారం బతుకమ్మ సంబురాలకు వేదికై ంది. నిత్యం రోగులకు చికిత్స అందించే వైద్య సిబ్బంది బతుకమ్మల వద్ద ఆడిపాడారు. కార్యక్రమంలో ఆసుపత్రి హెచ్‌వోడీ ప్రొఫెసర్ సరోజ, ఆర్‌ఎంఓ సమత, పూజ, నర్సింగ్ సూపరిటెండెంట్ ధనలక్ష్మి, నర్సింగ్ అధికారులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో బుధవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మహిళా కండక్టర్లు, డిపో సిబ్బంది బతుకమ్మలు పేర్చి ఆడిపాడారు. బస్టాండ్‌లోనూ బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. డీఎం హరిప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఖానాపూర్, కడెం, మామడ, దస్తురాబాద్ మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు తరలివచ్చి కోలాటం వేస్తూ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సీడీపీవో సరిత, మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్, పెంబి మండలాల అధ్యక్షులు దయానంద్, స్వప్నిల్‌రెడ్డి, ఎంపీవో రత్నాకర్‌రావు తదితరులు ఉన్నారు.

కుంటాల: మండలంలోని పెంచికల్‌పాడ్‌లో బుధవారం రాత్రి బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళలు బతుకమ్మలను అందంగా పేర్చి, పాటలు పాడుతూ నిమజ్జనానికి తరలించారు.

దుర్గామాతా.. నమోస్తుతే



లోకేశ్వరం: రాజురలో భక్తుల కుంకుమార్చనలు



కడెం: దర్శించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



పెంబిలో పూజలు చేస్తున్న జాన్సన్‌నాయక్



దిలావర్‌పూర్‌లో రూ.21లక్షల విలువైన నోట్లతో అలంకరించిన అమ్మవారి వద్ద భక్తులు

కుంటాల: జిల్లాలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. కుంటాల మండలంలోని గ్రామాల్లో మండపాల వద్ద బుధవారం పూజలు చేశారు. విఠాపూర్‌లో దీక్షాపరుల ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కుంటాలలో భజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవిని అర్చకుడు రామానుజన్ గురుజీ బృందం సభ్యులు పండ్లు, కూరగాయలతో అలంకరించారు.

లోకేశ్వరం: మండలంలోని ధర్మోరా, లోకేశ్వరం, పంచగుడి, పుస్పూర్, గొడిసెరా, పిప్రి, గడ్‌చాంద గ్రామాల్లో దుర్గాదేవి మండపాల వద్ద కుంకుమార్చనలు, పూజలు, హోమం నిర్వహించారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని కుర్మేవాడ, బోయవాడలో దుర్గామాత సరస్వతిదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. పురోహితులు యుగంధర్ శర్మ, నరహరిశర్మ పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు.

బాసర: మండల కేంద్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారిని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు దర్శించుకున్నారు. వీరికి బీజేపీ నాయకులు స్వాగతం పలికారు. ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్ అమ్మవారి హారతి, తీర్థప్రసాదం అందించి ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. వారి వెంట మాజీ సర్పంచ్ సతీశ్‌రావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు జిడ్డు సుభాశ్ యాదవ్ ఉన్నారు.

కడెం: మండలంలోని సారంగపూర్, లింగాపూర్, మాసాయిపేట్ గ్రామాల్లో దుర్గాదేవి మండపాల వద్ద కుంకుమపూజలు, అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఆయా మండపాల్లో ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు రమేశ్, జొన్నల చంద్రశేఖర్, లచ్చన్న పూజలు చేశారు. సారంగపూర్‌లో నాయకులను గ్రామస్తులు సన్మానించారు.

మండపాల్లో జాన్సన్‌నాయక్ పూజలు

ఖానాపూర్: పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాల్లో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు జాన్సన్‌నాయక్‌ను శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదం అందజేశారు.

రూ.21లక్షలతో అమ్మవారికి అలంకరణ

దిలావర్‌పూర్: మండల కేంద్రంతోపాటు న్యూలోలం, కాల్వ గ్రామాల్లో దుర్గాదేవి మండపాల వద్ద బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిలావర్‌పూర్ ఏకనాథుడి ఆలయ ప్రాంగణంలో రూ.21 లక్షల విలువైన నోట్లతో దుర్గాదేవి మండపాన్ని అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజాది కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు.

పెంబి: మండల కేంద్రంలోని దుర్గాదేవి మండపం వద్ద బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పెంబిలో బీఆర్ఎస్ నాయకుడు సుతారి మహేందర్ తండ్రి భూమన్న ఇటీవల మరణించగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, గంగారెడ్డి, శంకర్, గోవింద్, నరేందర్, శంకర్ తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి(కే), రాచాపూర్, వడ్యాల్ గ్రామాల్లో దుర్గాదేవి మండపాల వద్ద యజ్ఞం నిర్వహించారు. మహిళలు కుంకుమార్చనలు, అమ్మవారికి పూజలు చేశారు.

సారంగపూర్: మండలంలోని జామ్ గ్రామానికి చెందిన దుర్గాదేవి దీక్షాపరులు, భక్తులు బుధవారం 13 కిలోమీటర్ల దూరంలో ఉన్న నిర్మల్‌లోని నందిగుండం దుర్గామాత ఆలయానికి పాదయాత్రగా తరలివెళ్లారు. వీరికి ఆయా గ్రామాల్లో ప్రజలు నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.

హైదరాబాద్ తరలిన కొత్త ఉపాధ్యాయులు



బస్సును ప్రారంభిస్తున్న డీఈఓ రవీందర్‌రెడ్డి

నిర్మల్‌రూరల్: డీఎస్సీ-2024 ద్వారా కొత్తగా నియామకమైన ఉపాధ్యాయులు బుధవారం ఉదయం హైదరాబాద్ తరలివెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి, డీఈఓ రవీందర్‌రెడ్డి వీరికి నియామక పత్రాలు అందజేశారు. జిల్లాలో 236 ఎస్జీటీలు, 70 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, నలుగురు భాషోపాధ్యాయులు, నాలుగు పీఈటీ పోస్టులు భర్తీ కానున్నాయి. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం నుంచి ఐదు బస్సుల్లో ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్, పీఈటీ పోస్టులకు అర్హత సాధించిన ఉపాధ్యాయులు వెళ్లారు. డీఈఓ, జిల్లా పరీక్షల సహాయ అధికారిణి పద్మ జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో కొందరికి సీఎం రేవంత్‌రెడ్డి నియామక పత్రాలు అందజేయగా, మరికొందరికి డీఈఓ రవీందర్ రెడ్డి నియామక పత్రాలను అందించారు. వీరందరికీ దసరా సెలవుల్లోపు కౌన్సెలింగ్ ద్వారా పోస్టింగ్‌లు కేటాయించనున్నారు.

ప్రతిఒక్కరూ కళ్లను కాపాడుకోవాలి



ర్యాలీలో మాట్లాడుతున్న చైర్మన్ సత్యం

ఖానాపూర్: సెల్‌ఫోన్ వాడకం తగ్గించి ప్రతి ఒక్కరూ తమ కళ్లను కాపాడుకోవాలని మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం అన్నారు. ప్రపంచ కంటిచూపు దినోత్సవం పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని ప్రధాన రహదారిపై వైద్యారోగ్యశాఖ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. కంటి సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎల్‌వీ ప్ర సా ద్ కంటి ఆస్పత్రి సేవలను సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. కార్యక్రమంలో జన్నారపు శంకర్, నాయిని సంతోష్, అమానుల్లాఖాన్, కిశోర్‌నాయక్, తొంటి శ్రీనివాస్, షబ్బీర్‌పాషా, సిబ్బంది సాయన్న, వంశీ ఉన్నారు.

ఉపాధి పనులపై ప్రజావేదిక



రికార్డులు పరిశీలిస్తున్న డీఆర్డీవో విజయలక్ష్మి

ముథోల్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం 2023-24 ఆర్థికసంవత్సరంలో చేపట్టిన ఉపాధిహామీ పనులపై ప్రజావేదిక నిర్వహించారు. దీనికి డీఆర్డీవో విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలోని 19 గ్రామపంచాయతీల్లో 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు చేపట్టిన ఉపాధి పనుల నివేదికలను సిబ్బంది చదివి వినిపించారు. సామాజిక తనిఖీలో భాగంగా మండలంలోని గ్రామపంచాయతీల నుంచి రూ.30,691 రికవరీ చేసి సిబ్బందికి రూ.2వేలు జరిమానా విధించినట్లు ఎంపీడీవో శివకుమార్ తెలిపారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, విజిలెన్స్ ఆఫీసర్ అంబుడ్స్‌మన్, ఏపీవో శిరీష, సురేశ్‌బాబు, ఎంపీవో శివ తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ తరలించేలా పోరాటం



దీక్షా శిబిరంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

దిలావర్‌పూర్: మండల కేంద్రమైన దిలావర్‌పూర్, గుండంపల్లి గ్రామాల నడుమ నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని తరలించే వరకూ అలుపెరుగని పోరాటం చేస్తామని బీఆర్ఎస్ నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాంకిషన్‌రెడ్డి, నాయకులు డాక్టర్ సుభాశ్‌రావు, మండల కన్వీనర్ చిన్నారెడ్డి అన్నారు. గత 79 రోజులుగా దిలావర్‌పూర్‌లో కొనసాగుతున్న దీక్షలను బుధవారం వారు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏటా రెండు, మూడు పంటలు పండించే భూములను తీసుకుని కాలుష్యాన్ని వెదజల్లే ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ఫ్యాక్టరీని తరలించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి)కి వైకుంఠరథం అందజేత



వైకుంఠరథం వద్ద గ్రామస్తులు

నర్సాపూర్(జి): మండల కేంద్రానికి చెందిన చాట్ల దామోదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చాట్ల నర్సిములు- చాట్ల లింగుబాయి జ్ఞాపకార్థం వారి మనుములు శ్రీనివాస్, చక్రపాణి, కరుణాకర్ గ్రామానికి రూ.2.50 లక్షల విలువైన వైకుంఠరథాన్ని వీడీసీకి అందించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వైకుంఠరథాన్ని ఉపయోగించుకోవచ్చని దాతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో చాట్ల దామోదర్, చాట్ల భూమేశ్వర్, నిమ్మ రాములు, రాజారెడ్డి, రాజేందర్, గంగారాం, సంతోష్, వెంకట్‌రెడ్డి భూమారెడ్డి, రాజు ఉన్నారు.

వేణుగోపాలస్వామి రథోత్సవం



రథం వద్ద భక్తులు

లక్ష్మణచాంద: శరన్నవరాత్రులను పురస్కరించుకొని మండల కేంద్రంలో శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం కొనసాగుతోంది. ఏడోరోజైన బుధవారం స్వామివారిని సింహ వాహనంపై ఊరేగించారు. ఈసందర్భంగా పలువురు గ్రామస్తులు రథోత్సవంలో పాల్గొన్నారు.

కొలువు సాధించిన సిబ్బందికి సన్మానం



నళినిదేవిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సారంగపూర్: మండలంలోని చించోలి(బి) గ్రామ సమీపంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో అవుట్‌సోర్సింగ్ విభాగంలో పని చేస్తున్న నలుగురు ఉపాధ్యాయులు డీఎస్సీలో సత్తా చాటి ఉద్యోగాలు సాధించారు. అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుడు షేక్ షఫీ స్కూల్ అసిస్టెంట్(బయాలజీ)గా, ఆర్ట్ టీచర్ లంక మోహన్ ఆదిలాబాద్ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్(సోషల్ స్టడీస్)గా ఎంపికయ్యాడు. తెలుగు భాషా పండిట్‌గా పని చేసే నళినీదేవి జగిత్యాల జిల్లాలో తెలుగు ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. గజేందర్ అనే ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్(గణితం)గా ఉద్యోగం సాధించాడు. వీరిని బుధవారం పాఠశాలలో ప్రిన్సి పాల్ ప్రకాశ్, తోటి సిబ్బంది సత్కరించి వీడ్కోలు పలికారు.

ఎస్జీటీగా సింగిరెడ్డి రజిత



కడెం: మండలంలోని అల్లంపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి రాధ-రాంరెడ్డి దంపతుల కూతురు రజిత ఎస్జీటీగా ఎంపికైంది. ఒకటి నుంచి పదోతరగతి వరకు గ్రామంలోని జీయర్ గురుకులంలో, ఇంటర్, డిగ్రీ బోథ్‌లోని వాగ్దేవి కళాశాలలో, డీఎడ్ ఫాతీమా కళాశాల వరంగల్‌లో పూర్తి చేసింది. 2019లో రజితకు విజయ్‌తో వివాహం కాగా వీరికి ఓ కుమారుడు. వి జయ్ ప్రైవేటు టీచర్‌గా పని చేస్తూ రజితను పోటీపరీ క్షలకు సిద్ధమయ్యేలా ప్రోత్సహించారు.

పరామర్శ

కుంటాల: మండలంలోని కల్లూరులో గైని రాందాస్, ఉమ్మెడ పోశెట్టి ఇటీవల మృతి చెందారు. బుధవారం బీఆర్ఎస్ నాయకులు కిరణ్ కొమ్రేవార్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి, దశరథ్, దత్తు, సాయి రాజ్, పాల్గొన్నారు.